# APTET – May – 2018

## PAPER – I

## (12-6-2018 S1)

1. The Number of Aptitude Tests in a Differential Aptitude Test are,

   డిఫరెన్షియల్ ఆప్టిట్యూడ్ పరీక్ష యందలి సహజ సామర్థ్య పరీక్షల సంఖ్య

   1. 05
   2. 08
   3. 10
   4. 12

2. According to Guilford the following is not the characteristic feature of creative people

   1. Fluency
   2. Rigidity
   3. Originality
   4. Redefinition

   గిల్‌ఫర్డ్ ప్రకారం సృజనాత్మక వ్యక్తుల లక్షణాలకు చెందనిది

   1. ధారాళత
   2. అనమ్యత
   3. సహజత్వం
   4. పునర్నిర్వచనం

3. The last stage of Kohlberg's moral development is

   1. Morality of individual principles, conscience
   2. Obedience for avoiding punishment
   3. Authority, maintaining social order
   4. Agreements, Individual rights

   కోల్‌బర్గ్ ప్రకారం వ్యక్తి నైతిక వికాసంలో చివరి దశ

   1. వ్యక్తిగత సూత్రాలు, అంతరాత్మ దశ
   2. శిక్షనుండి తప్పించుకొనేందుకు విధేయత
   3. అధికారం, సాంఘిక క్రమాన్ని నిర్వహించే రీతి
   4. ఒప్పందాలు, వ్యక్తిగత హక్కులు

4. In this defence mechanism an individual tries to attribute his own defects on others is

   1. Regression
   2. Fantasy
   3. Projection
   4. Displacement

   వ్యక్తి తనలోని లోపాలను ఇతరులకు ఆపాదించడం అనేది
   ~~ఈ~~ రక్షక తంత్రం

   1. ప్రతిగమము
   2. స్వైరకల్పన
   3. ప్రక్షేపణం
   4. విస్థాపనం

5. Piaget termed the cognitive structures responsible for person's organised patterns of behavior as

1. Assimilation
2. Adaptation
3. Schemata
4. Accommodation

వ్యక్తియొక్క సంఘటిత ప్రవర్తనా నమూనాలకు కారణభూతమైన సంజ్ఞానాత్మక నిర్మాణాలను పియాజె ఇలా పిలిచారు

1. సాంశీకరణ
2. అనుకూలత
3. స్కీమాటా
4. అనుగుణ్యత

6. The following is known as 'Gang age'

1. Infancy
2. Early childhood
3. Adolescence
4. Late childhood

ముఠాదశ అని పిలువడే దశ

1. శైశవ దశ
2. పూర్వ బాల్యదశ
3. కౌమార దశ
4. ఉత్తర బాల్యదశ

7. A child who is attracted to participate in running race on account of the prize announced for every participant, against his wish not willing to participate for fear of spoiling his new dress. This conflict is

1. Approach - Avoidance
2. Approach - Approach
3. Avoidance - Avoidance
4. Double approach - Avoidance

తనక్రొత్త బట్టలు పాడౌతాయనే భయం వల్ల పరుగు పందెంలో పాల్గొన కూడదనుకున్న పిల్లవాడు, పాల్గొన్న ప్రతి వారికి బహుమతి ప్రకటించడం వల్ల పందెం పట్ల ఆకర్షితమవడంలోని సంఘర్షణ

1. ఉపగమ - పరిహార
2. ఉపగమ - ఉపగమ
3. పరిహార - పరిహార
4. ద్వి ఉపగమ - పరిహార

8. Children from this home environment show childish, withdrawal, dependence, fear, jealous behaviours

1. Accepting the child
2. Harmony, Good adjustment
3. Consistent, accurate discipline
4. Over caring, pampering

చిన్న పిల్లల్లా ప్రవర్తన, ఉపసంహరణ, పరాధీనత, భయం, ఈర్ష్య వంటి ప్రవర్తనలు ఈ గృహవాతావరణం గల పిల్లల్లో ఉంటాయి

1. శిశువును అంగీకరించడం
2. సామరస్యం, మంచి సర్దుబాటు
3. స్థిరమైన, ఖచ్చితమైన క్రమశిక్షణ
4. అతిసంరక్షణ, అతిగారాబం

9. One of the following is a projective test

1. Bell's adjustment inventory
2. Self confidence inventory
3. Vinland's Social maturity scale
4. Thematic apperception test

క్రింది వానిలో ఒకటి ప్రక్షేపక పరీక్ష

1. బెల్ సర్దుబాటు శోధిక
2. ఆత్మవిశ్వాస శోధిక
3. విన్‌లాండ్ సాంఘిక పరిపక్వత స్కేలు
4. ఇతివృత్తి గ్రాహ్యక పరీక్ష

10. The characteristic feature of an individual with "adjustment" is

1. Self pity
2. Emotional imbalance
3. Good mental health
4. Unrealistic attitude

"సర్దుబాటు" గల వ్యక్తి యొక్క లక్షణం

1. ఆత్మన్యూనత
2. ఉద్వేగ అస్థిరత
3. మంచి మానసిక ఆరోగ్యం
4. అవాస్తవ దృక్పథం

11. According to Golman, the skill of 'understanding others' comes under this dimension of emotional intelligence

1. Social contact
2. Self contact
3. Self management
4. Maintenance of relations

గోల్‌మన్ ప్రకారం 'ఇతరులను అర్థం చేసుకోవడం' అనే నైపుణ్యం ఉద్వేగాత్మక ప్రజ్ఞలోని క్రింది విశేషానికి చెందును

1. సాంఘిక పరిచయం
2. స్వయం పరిచయం
3. స్వీయ నిర్వహణ
4. సంబంధాల నిర్వహణ

12. In an experiment this variable plays the role of 'cause'

1. Dependent variable
2. Independent variable
3. Intervening variable
4. No variable

ఒక ప్రయోగంలో 'కారణం' పాత్రను పోషించే చరం

1. పరతంత్ర చరం
2. స్వతంత్ర చరం
3. జోక్య చరం
4. ఏచరమూ కాదు

13. Identify the unrelated pair

1. Observational learning - Bandura
2. Theory of instruction - Bruner
3. Insight learning - Pavlov
4. Trial and error theory - Thorndike

సరికాని జతను గుర్తించండి

1. పరిశీలనాభ్యసనం - బండూరా
2. బోధనా సిద్ధాంతం - బ్రూనర్
3. అంతర్దృష్టి అభ్యసనం - పావ్లోవ్
4. యత్నదోష సిద్ధాంతం - థార్న్‌డైక్

14. This theory originated from Gestaultism

1. Operant conditioning
2. Classical conditioning
3. Trial and Error learning
4. Insight learning

గెస్టాల్ట్ వాదం నుండి ఆవిర్భవించిన సిద్ధాంతం

1. కార్యసాధక నిబంధనం
2. సంప్రదాయ నిబంధనం
3. యత్న-దోష అభ్యసనం
4. అంతర్దృష్టి అభ్యసనం

15. The laws and theories come under this category of concepts

    1. Conjunctive concept
    2. Disjunctive concept
    3. Relational concept
    4. Simple concept

    సిద్ధాంతాలు, సూత్రాలు క్రింది భావనా రకానికి చెందును

    1. సంయోజిత భావన
    2. వియోజిత భావన
    3. సంబంధిత భావన
    4. సరళ భావన

16. People remember incomplete or interrupted tasks better than completed tasks – This is known as

    1. Dezavu
    2. Zeigarnik effect
    3. Hallo effect
    4. Gestaultism

    పూర్తిగా నేర్చుకున్న లేదా చేసిన పనుల కంటే మధ్యలో వదిలివేసిన విషయాలు లేదా పనులు బాగా జ్ఞాపకం వుండడాన్ని యిలా పిలుస్తారు.

    1. డెజావూ
    2. జైగార్నిక్ ప్రభావం
    3. హాలో ప్రభావం
    4. సమగ్రాకృతి

17. The law of learning that encourages Drill and Home work is

1. Law of Readiness
2. Law of exercise
3. Law of effect
4. Law of Interference

డ్రిల్ మరియు ఇంటి పనిని ప్రోత్సహించే అభ్యసన నియమం

1. సంసిద్ధతా నియమం
2. అభ్యాస నియమం
3. ఫలిత నియమం
4. అవరోధ నియమం

18. The memory process which refers to the mental process of retrieval of information from the past without any cue or base

1. Recognition
2. Recall
3. Redintigrative memory
4. Re-learning

ఏ విధమైన ఆధారం లేకుండా తొలుత నేర్చుకున్న అంశాన్ని గుర్తుకు తెచ్చుకునే స్మృతి ప్రక్రియ రకం

1. గుర్తింపు
2. పునఃస్మరణ
3. త్వరితసమైక్య స్మృతి
4. పునరభ్యసనం

19. The interference of new memories with the retrieval of old memories is

1. Proactive inhibition
2. Deja vu
3. Retroactive inhibition
4. Redintigrative memory

క్రొత్తగా నేర్చుకున్న అంశాలు గతంలో నేర్చుకున్న విషయాల పునఃస్మరణకు ఆటంకం కల్గించడాన్ని ఇలా పిలుస్తారు

1. పురోగమన అవరోధం
2. డెజావూ
3. తిరోగమన అవరోధం
4. త్వరిత సమైక్యస్మృతి

20. If a child gets bored while doing an activity, it's a sign for this -

1. the child needs remedial teaching
2. the child is not intelligent
3. the activity became mechanical
4. the child is an under achiever

ఒక కృత్యాన్ని నిర్వహిస్తూ విద్యార్థి బోర్ ఫీలయితే, అది క్రింది దానికి చిహ్నం

1. విద్యార్థికి సవరణాత్మక బోధన అవసరం
2. విద్యార్థి ప్రజ్ఞావంతుడు కాడు
3. కృత్యము యాంత్రికంగా తయారయ్యింది
4. విద్యార్థి తక్కువస్థాయి సాధనకలవాడు

21. When learning in one situation hinders or weakens the learning in another situation. This is

1. Positive transfer of learning
2. Negative transfer of learning
3. Zero transfer of learning
4. Bi lateral transfer of learning

ఒక పరిస్థితిలో నేర్చుకున్న విషయం వేరొక పరిస్థితిలోని అభ్యసనాన్ని అవరోధపరిస్తే లేక తగ్గిస్తే దానిని యిలా పిలుస్తారు.

1. అనుకూల అభ్యసనబదలాయింపు
2. ప్రతికూల అభ్యసనబదలాయింపు
3. శూన్య అభ్యసనబదలాయింపు
4. ద్విపార్శ్వ అభ్యసనబదలాయింపు

22. According to Vygotsky, the speech at three years of age in language development is

1. Private speech
2. Silent inner speech
3. Social speech
4. Outer speech

వైగోట్స్కీ భాషావికాసంలో మూడు సంవత్సరాల వయస్సులో కనబడే ప్రసంగం

1. ప్రైవేటుప్రసంగం
2. నిశ్శబ్ద అంతర్గతప్రసంగం
3. సాంఘికప్రసంగం
4. బాహ్యాప్రసంగం

23. Pickup the correct statement

1. Eclectic counselling is a mixed method
2. Directive counselling is counsellee centered
3. Non-Directive counselling is counsellor centered
4. In Non-Directive counselling, counsellor directs the solution

సరియైన ప్రవచనాన్ని ఎంపిక చేయండి

1. శ్రేష్ఠగ్రహణ మంత్రణం మిశ్రమ పద్ధతి
2. నిర్దేశిత మంత్రణం మంత్రణార్థి కేంద్రంగా వుంటుంది
3. అనిర్దేశిత మంత్రణం మంత్రణకుని కేంద్రంగా వుంటుంది
4. అనిర్దేశిత మంత్రణంలో మంత్రణకుడు సమస్యకు పరిష్కారాన్ని నిర్దేశిస్తాడు.

24. School development plan is prepared by

1. Ward members under the leadership of Sarpanch
2. Team of teachers under the leadership of Mandal Educational Officer
3. Parents of Students in the School Complex
4. School management committee

పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేసేది

1. సర్పంచ్ నాయకత్వంలో వార్డు సభ్యులు
2. మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం
3. పాఠశాల సముదాయంలోని విద్యార్థుల తల్లిదండ్రులు
4. పాఠశాల యాజమాన్య కమిటీ

25. NCF 2005 guidelines on home work at primary level is,

1. Two hours home work for a week upto 2nd class
2. Two hours home work for a week from 3rd class
3. Two hours home work for a week for all primary classes
4. One hour home work for a week for 1st class

ప్రాథమిక స్థాయిలో ఇంటి పని గూర్చి జాతీయ విద్యాప్రణాళికా చట్రం - 2005 మార్గనిర్దేశం

1. రెండవ తరగతి వరకూ వారానికి రెండు గంటల ఇంటిపని
2. మూడవ తరగతి నుండి వారానికి రెండు గంటల ఇంటిపని
3. అన్ని ప్రాథమిక తరగతులకూ వారానికి రెండు గంటల ఇంటిపని
4. ఒకటవ తరగతికి వారానికి ఒక గంట ఇంటిపని

26. Writing disability is

1. Dyslexia
2. Dysphasia
3. Dysgraphia
4. Dyscalculia

లేఖన సంబంధ వైకల్యం

1. డిస్‌లెక్సియా
2. డిస్‌ఫేసియా
3. డిస్‌గ్రాఫియా
4. డిస్‌కాలిక్యులియా

27. The weightage to be given for written works in formative evaluation

నిర్మాణాత్మక మూల్యాంకనంలో రాత అంశాలకు ఇవ్వాల్సిన భారత్వం

1. 25 marks
2. 20 marks
3. 15 marks
4. 10 marks

28. The following learning resource is confined to teachers

1. Seminar
2. Books
3. Internet
4. In-service trainings

క్రింది అభ్యసన వనరు ఉపాధ్యాయులకు పరిమితం

1. సెమినార్
2. పుస్తకాలు
3. ఇంటర్‌నెట్
4. వృత్యంతర శిక్షణలు

29. For successful teaching, teacher has to

1. Use textbooks only as sources of teaching
2. Follow teacher centered methods for teaching
3. Limit the evaluation to classroom activities only
4. Prepare and execute teaching plans considering the diversified needs of the students

బోధన ఫలవంతం కావడానికి ఉపాధ్యాయుడు అనుసరించవలసినది

1. పాఠ్యపుస్తకాలను మాత్రమే బోధనా వనరులుగా ఉపయోగించడం
2. పాఠ్యాంశబోధనకు ఉపాధ్యాయ కేంద్ర పద్ధతులను అనుసరించడం
3. మూల్యాంకనాన్ని తరగతి కృత్యాలకు మాత్రమే పరిమితం చేయడం
4. విద్యార్థుల భిన్న అవసరాలను గుర్తిస్తూ బోధనా ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం

30. This chapter of RTE Act - 2009 contains the rules and standards prescribed for school

1. Chapter I
2. Chapter III
3. Chapter VIII
4. Schedule

పాఠశాలకు నిర్దేశించబడిన నియమాలు, ప్రామాణికాలు పొందుపరచబడిన విద్యాహక్కు చట్టం - 2009 లోని విభాగం

1. అధ్యాయం I
2. అధ్యాయం III
3. అధ్యాయం VIII
4. షెడ్యూలు

31. "గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి" అని వరహాలయ్యతో అన్నవారు

1. శ్రీకృష్ణదేవరాయలు
2. తెనాలి రామకృష్ణుడు
3. మహామంత్రి తిమ్మరుసు
4. తాతాచార్యులు

32. కిటకిట తలుపులు కిటారు తలుపులు
ఎప్పుడు తీసినా చప్పుడుకావు .... ఈ పొడుపు కథకు విడుపు

1. ద్వారాలు
2. చేతివేళ్ళు
3. కనురెప్పలు
4. పెదవులు

33. కింది పదాలను సరైన అర్థాన్నిచ్చే పదాలతో జతపర్చండి.

(అ) పరామర్శ (క) ప్రేమ

(ఆ) నేస్తాలు (గ) పలకరించడం

(ఇ) మమకారం (చ) స్నేహితులు

1. అ - గ; ఆ - చ; ఇ - క
2. అ - క; ఆ - గ; ఇ - చ
3. అ - చ; ఆ - క; ఇ - గ
4. అ - గ; ఆ - క; ఇ - చ

34. 'వృషభం' అనగా అర్థం.

1. సింహం
2. ఆవు
3. దున్నపోతు
4. ఎద్దు

35. 'మొసలి కన్నీరు' జాతీయాన్ని ఈ అర్థంలో ప్రయోగిస్తారు

1. ప్రయోజనం గలది
2. అనుభవం సంపాదించు
3. తెలివితక్కువ
4. లేని బాధను నటించడం

36. "ఎలుక విందు" గేయ కథ రచయిత

1. గిడుగు రాజేశ్వరరావు
2. కొండపల్లి శేషగిరిరావు
3. దాశరథి కృష్ణమాచార్య
4. వానమామలై వరదాచార్యులు

37. జాతీయజెండాలో తెలుపు రంగు వీటికి చిహ్నం

1. ధైర్యం, త్యాగం
2. శాంతి, సత్యం
3. నమ్మకం, సమృద్ధి
4. భూమి, సమృద్ధి

38. “ఆవులు గట్టు ఎక్కి గడ్డి మేశాయి” ఈ వాక్యం

1. సామాన్యవాక్యం
2. సంయుక్తవాక్యం
3. సంశ్లిష్టవాక్యం
4. మహావాక్యం

39. ‘పరికించు’ పదానికి పర్యాయపదాలు

1. నైపుణ్యం, సామర్థ్యం
2. గౌరవం, విలువ
3. పౌరుషం, ప్రతిజ్ఞ
4. పరిశీలించు, చూచు

40. “గుర్వాజ్ఞ” పదాన్ని విడదీయగా వచ్చిన రూపం

1. గుర్వ + ఆజ్ఞ
2. గుర + ఆజ్ఞ
3. గురు + ఆజ్ఞ
4. గుః + ఆజ్ఞ

41. “పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బందికి సహకరించడం, నిరక్షరాస్యులైన పెద్దలకు చదువు నేర్పించడం” వంటివి ఈ స్పృహకు చెందుతాయి

1. నైతికస్పృహ
2. సామాజికస్పృహ
3. భాషాస్పృహ
4. ఆధ్యాత్మికస్పృహ

42. "దమ్మం" అను పదానికి ప్రకృతి

1. ధర్మం
2. ధార్మికం
3. దారవం
4. దమ్ము

43. రచయిత ఆత్మాశ్రయ శైలిలో, తాను చూసిన ప్రదేశాన్ని గురించి వర్ణించే రచన

1. జీవయాత్ర
2. యాత్రారచన
3. జీవితచరిత్ర
4. వ్యాసం

44. కర్షకులు, కార్మికులు, పీడితులు, పేదలు అనుభవించే కష్టసుఖాలను కవితా వస్తువులుగా తీసుకొని ఖడ్గసృష్టి చేసింది.

1. సి. నారాయణరెడ్డి
2. శ్రీరంగం శ్రీనివాసరావు
3. నండూరి రామమోహనరావు
4. నార్ల వేంకటేశ్వరరావు

45. 'అనిమిషులు' అనగా

1. నిముషం మాత్రమే బతికే వారు
2. రెప్పపాటు లేనివారు
3. పొట్టతో పాకేవారు
4. నీటి నుండి పుట్టువారు

46. 'నిశ్చయం' - అను పదం యొక్క గణం

1. రగణం
2. సగణం
3. జగణం
4. తగణం

47. ఒక పనిని చేయవద్దనే అర్థాన్ని సూచించే వాక్యం

1. అనుమత్యర్థక వాక్యం
2. విధ్యర్థక వాక్యం
3. నిషేధార్థక వాక్యం
4. సామర్థ్యార్థక వాక్యం

48. చేతిలో అనువుగా ఒదిగి ఒక విషయానికి సంబంధించిన వివరణను ఇచ్చే కాగితం

1. వార్తాపత్రిక
2. దినపత్రిక
3. సంకలనం
4. కరపత్రం

49. పత్రికొకటియున్న పదివేల సైన్యము
పత్రికొక్కటున్న మిత్రకోటి .... తరువాత వచ్చే పద్యపాదాన్ని గుర్తించండి.

1. పరుల పుస్తకము నెరువు తెచ్చితివేని
2. స్తవనీయ, దేవు, శ్రుతులన్
3. ప్రజకు రక్షలేదు పత్రిక లేకున్న
4. పేదవాని యింట పెండ్లైన యెరుగరు

50. బాలికల విద్యే ప్రధాన ఇతివృత్తంగా రాయబడిన పాఠం

1. శ్రీలు పొంగిన జీవగడ్డ
2. తెలుగు వెలుగు
3. జానపద కళలు
4. సీత ఇష్టాలు

కింది గద్యాన్ని చదివి **51-52** ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

పగలు ఎక్కువగా నిద్రపోవడం కూడా ఉపవాసంలోని ఒక అంశమే. ఉపవాసం వల్ల ఆకలిదప్పుల అనుభూతి ఏమిటో తెలుస్తుంది. శక్తిసామర్థ్యాలు క్షీణించడం తెలుస్తుంది. హృదయాన్ని పరిశుద్ధ పరచడమే దీని పరమావధి.

51. పై గద్యంలో 'శక్తిసామర్థ్యాలు' వంటి జంట పదం ఉంది గుర్తించండి.

1. క్షీణించడం
2. అనుభూతి
3. ఉపవాసాంశం
4. ఆకలిదప్పులు

52. ఉపవాస ప్రధానలక్ష్యం

1. ఎక్కువగా నిద్రపోవడం
2. ఆకలిదప్పుల అనుభూతి
3. హృదయం పరిశుద్ధమవడం
4. శక్తిసామర్థ్యాలు క్షీణించడం

కింది పద్యాన్ని చదివి **53-54** ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

సద్గురులు చేయు నుపదేశ సారములును
నెంత యజ్ఞానమైనను నిట్టెపోవు
మంచి వైద్యుడిచ్చెడి చిన్నిమాత్రచేత
దారుణంబగు రోగంబు తొలగునట్లు

53. సద్గురువుల ఉపదేశం వల్ల తొలగిపోయేది

 1. సారం
 2. అజ్ఞానం
 3. దారుణం
 4. రోగం

54. పై పద్యంలో గురువును వీరితో పోల్చారు.

 1. అజ్ఞాని
 2. ఉపదేశి
 3. వైద్యునితో
 4. చిన్నమాత్రతో

55. శ్రవ్య బోధనాభ్యసన ఉపకరణం

1. సంగీతవాయిద్యం
2. టి.వి.
3. కంప్యూటర్
4. చార్టులు

56. నీతివిద్య, ఆరోగ్యవిద్య, విలువలవిద్య అనేవి

1. బోధనేతర కార్యక్రమాలు
2. సహపాఠ్యాంశాలు
3. సామర్థ్యాధారిత కార్యక్రమాలు
4. మదింపు లక్షణాలు

57. ద్రావిడ భాషకు సహజమైన ట, డ, ళ అనే అక్షరాలు

1. కంఠ్యాలు
2. తాలవ్యాలు
3. మూర్ధన్యాలు
4. ఓష్ఠ్యాలు

58. ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలో ప్రజలు ఉపయోగించే భాషావ్యవహార రూపం

1. గ్రాంథికభాష
2. మాతృభాష
3. మాండలికభాష
4. వ్యవహార భాష

59. విద్యార్థి ఒక తరగతి నుండి మరో తరగతికి ఉత్తీర్ణుడైనప్పుడు ఆ సంవత్సరాంతానికి కనీసం నేర్చుకోవలసిన సామర్థ్యాలు సూచించేది.

1. కనీస అభ్యసనస్థాయి
2. విద్యలో నాణ్యత
3. భాషాలక్ష్యాలు
4. విద్యాదర్శిని

60. విద్యార్థి తాను నేర్చుకున్న విషయాన్ని సొంతమాటల్లో రాస్తే అది

1. పదజాలం
2. ప్రశంస
3. స్వీయరచన
4. సృజనాత్మకత

61. “Can you prove you have courage?” said father with a scowl.

Choose the meaning of the word “scowl”.

1. the expression of pleasure
2. very anxiously
3. an angry look
4. breathing roughly

62. Gopi’s mother made a futile attempt to get up.

Choose the synonym of the word “futile”

1. voracious
2. unsuccessful
3. unwilling
4. shocked

63. Some of them lived far away from the civilized society.

Choose the antonym of the word “civilized”.

1. cultured
2. polished
3. uncultured
4. refined

64. Choose the word with correct spelling.

1. humaniterian
2. humanitarion
3. humanetarian
4. humanitarian

65. The old Giant leaps down the stairs, into the snowy garden.

1. to give way to others
2. to hop down from a place
3. to make arrangements
4. to live happily

66. Choose a word with a suffix.

1. research
2. nature
3. answer
4. matriculation

67. Choose the simple sentence from the following.

1. The baby cried.
2. He went to market and bought vegetables.
3. Study. Else you will fail
4. He felt hungry so he ate an apple.

68. Choose the grammatically correct sentence from the following.

1. Why are you angry on me?
2. Why are you angry with me?
3. Why do you angry on me?
4. Why did you angry on me?

69. What ______ yesterday?

Choose the correct verb and subject that fit the blank.

1. did you did
2. will you do
3. do you do
4. did you do

70. The sitar can <u>produce</u> harmonious music.

Choose the part of speech of the word 'produce'.

1. a verb
2. a noun
3. a pronoun
4. an adjective

71. My elder sister, who lives in Hyderabad, will come here tomorrow.

This sentence has

1. a conditional clause
2. a non-defining relative clause
3. a defining relative clause
4. a noun clause

72. I shall give her the message as soon as I ______ her.

1. will have seen
2. would have seen
3. would see
4. see

73. He arrived at the station on _____ foot.

Choose the correct article that fits the blank.

1. a
2. an
3. the
4. No article is needed

74. The accident sadly resulted _____ the death of a man.

1. with
2. in
3. at
4. for

75. Indian generals are not so good as ours.

Choose the comparative degree of this sentence.

1. Indian generals are better than ours.
2. Indian generals are the best generals in the world.
3. Our generals are better than Indian generals.
4. Our generals are as good as Indian generals.

76. Two ladies stand in the way. You are very eager to catch the train.

The expression that can be used in this context is :

1. Oh no, ladies !
2. How lovely !
3. Good luck
4. Excuse me !

77. The police arrived in no time.

Choose the correct question tag of this sentence.

1. Weren't they?
2. did they?
3. haven't they?
4. didn't they?

78. "You will pick Oakum tomorrow morning," said the gentleman

Choose the correct reported speech of the sentence.

1. The gentleman said that he would pick Oakum the next day morning.
2. The gentleman told that he will pick Oakum the next day morning.
3. The gentleman said that he would pick Oakum tomorrow morning.
4. The gentleman asked that he would pick Oakum tomorrow morning.

79. Shivaji once attacked the city of Surat.

Choose the passive voice of the sentence.

1. The city of Surat is once attacked by Shivaji.
2. The city of Surat has been attacked by Shivaji.
3. The city of Surat was once attacked by Shivaji.
4. Shivaji was once attacked by the city of Surat.

80. How shall I treat you

Choose the punctuation mark that comes at the end of the sentence.

1. An exclamation mark
2. A comma
3. A question mark
4. A full stop

81. I request you to attend my elder sister's marriage on 9$^{th}$ July along with your family.

The above line appears in :

1. A letter of invitation
2. A diary entry
3. An essay on marriages
4. A description

82. Choose the list of words in the correct alphabetical order.

1. strange, bloat, approach, harmony
2. approach, bloat, harmony, strange
3. bloat, strange, harmony, approach
4. harmony, approach, bloat, strange

83. Read the passage and choose the correct answer to the question given after.

As a teenager, Nicholas had two passions, photography and kite flying. During a trip to India to make a photo report on kite making, he learnt about the unique style of photography.

Nicholas was on a trip to India because

1. he was a teenager
2. he wanted to know more about India
3. he wanted to make a photo report on kite making
4. he wanted to fly kites in India

84. Read the passage and choose the correct answer to the question given after.

There are many uses of libraries. A library spreads knowledge. The poor students who cannot afford to purchase books, can make the best use of a library. They can borrow books and gather knowledge.

The poor students who cannot afford to purchase book, gather knowledge by:

1. spreading knowledge
2. borrowing books from the library
3. not making use of a library
4. meeting his family members

85. The following is not a part of curriculum.

1. Selecting teaching approaches
2. Outlining objectives and learning experience
3. Bringing about the desired out comes
4. Providing facilities to schools.

86. The expression, ‘Communicative competence’ was coined by

1. Hornby
2. Hymes
3. Watson
4. Skinner

87. Choose the reading text that increases the child’s sensitiveness to beauty of language and thought and helps to develop his sense of imagination and appreciation.

1. Poetry
2. A lesson in a supplementary reader
3. A short story
4. An article

88. Classroom activities are carried out only in the target language. Use of mother tongue is strictly avoided.

This principle is followed in :

1. Grammar translation method
2. Bilingual method
3. Direct method
4. S-O-S method

89. This is not an example of a <u>Proficiency test</u> in English

1. EAMCET
2. TOEFL
3. IELTS
4. The English component in Civil Services examination

90. I left my phone on the left side of the room

The word ‘left’ is used here as a

1. synonym
2. homonym
3. antonym
4. homophone

91. If $P = 4x^2$, $T = 5x$ and $R = 5y$ then $\frac{PTR}{100}$ is equal to

$P = 4x^2$, $T = 5x$ మరియు $R = 5y$ అయిన $\frac{PTR}{100}$ విలువ

1. $x^3y$
2. $xy$
3. $xy^2$
4. $4x$

92. L.C.M of 48, 56, 72 is

48, 56, 72 ల క.సా.గు

1. 108
2. 1080
3. 1008
4. 180

93. Ravi has ₹ 20 and Madhu has 30 times more than Ravi's money then Madhu has (in Rupees)

రవి దగ్గర ₹ 20 కలవు. మధు వద్ద రవి కంటే 30 రెట్లు ఎక్కువ డబ్బు కలదు. అయిన మధు వద్ద వున్నది (రూపాయలలో)

1. 400
2. 600
3. 450
4. 650

94. Mahesh earns ₹ 375 daily. If he spends ₹ 200 then his savings in a day is (in Rupees)

మహేష్ ప్రతిదినము ₹ 375 సంపాదించును. అతను ₹ 200 ఖర్చుచేసిన, ప్రతిరోజు అతను పొదుపుచేసే మొత్తం (రూపాయలలో)

1. 275
2. 175
3. 205
4. 105

95. Number of Symmetric lines for a Rectangle is

దీర్ఘచతురస్రమునకు గల సౌష్టవ రేఖల సంఖ్య

1. 2
2. 3
3. 1
4. 4

96. If $\frac{x}{2}+\frac{1}{3}=1$ then the value of '$x$' is

$\frac{x}{2}+\frac{1}{3}=1$ అయిన '$x$' యొక్క విలువ

1. $\frac{3}{4}$
2. $\frac{4}{3}$
3. $\frac{3}{2}$
4. $\frac{-4}{3}$

97. If $3^x = 729$ then $x^2$ is equal to

$3^x = 729$ అయిన $x^2$ యొక్క విలువ

1. 25
2. 49
3. 16
4. 36

98. If $3x + 4 = 5x - 4$ then the value of '$x$' is

$3x + 4 = 5x - 4$ అయిన '$x$' యొక్క విలువ

1. 4
2. 3
3. 2
4. 1

99. Sum of two integers is 18. If one of them is (–20) then the other number is

రెండు పూర్ణసంఖ్యల మొత్తం **18.** అందులో ఒకటి (–20) అయిన రెండవది

1. 8
2. 18
3. 28
4. 38

100. Product of the integers in between (– 4) and 0

(– 4) మరియు 0 ల మధ్య గల పూర్ణసంఖ్యల లబ్ధం

1. 6
2. 5
3. – 6
4. 0

101. The weight of a goat is 27 kgs. If the weight of a horse is 18 times the weight of the goat then weight of the horse is (in kgs)

ఒక మేక బరువు **27** కేజిలు. ఒక గుర్రపు బరువు మేక బరువుకు **18** రెట్లు అయిన గుర్రము యొక్క బరువు (కేజీలలో)

1. 486
2. 468
3. 438
4. 482

102. If the sides of a triangle are 2a + 3b, b – a, 4a – 2b then its perimeter

ఒక త్రిభుజపు భుజాలు 2a + 3b, b – a, 4a – 2b అయిన
ఆ త్రిభుజపు చుట్టుకొలత

1. 5 + 2b
2. 5a + b
3. 5a – 2b
4. 5a + 2b

103. In a quadrilateral, the angles are $x^o$, $(x+10)^o$, $(x+20)^o$, $(x+30)^o$ then $x$ is equal (in degrees)

ఒక చతుర్భుజ కోణాలు వరుసగా $x^o$, $(x+10)^o$, $(x+20)^o$ మరియు $(x+30)^o$ అయిన $x$ యొక్క విలువ (డిగ్రీలలో)

1. 85
2. 75
3. 65
4. 45

104. If area of the triangle is 220 $cm^2$ and its height is 11 cm then the base of the triangle is (in cm)

ఒక త్రిభుజ వైశాల్యము **220** సెం.మీ$^2$ మరియు దాని ఎత్తు **11** సెం.మీ అయిన ఆ త్రిభుజపు భూమి (సెం.మీ.లలో)

1. 40
2. 30
3. 20
4. 10

105. If perimeter of an equilateral triangle is 54 cm then the length of its side is (in cm)

ఒక సమబాహు త్రిభుజము యొక్క చుట్టుకొలత **54** సెం.మీ. అయిన దాని భుజం యొక్క పొడవు (సెం.మీ.లలో)

1. 16
2. 17
3. 18
4. 19

106. One of the following two digit number is a perfect square and a perfect cube

క్రింది వానిలో పరిపూర్ణ వర్గము మరియు పరిపూర్ణ ఘనము అగు రెండంకెల సంఖ్య

1. 32
2. 91
3. 16
4. 64

107. Express 10 cm in kilometers

10 సెం.మీ. లను కిలోమీటర్లలో వ్యక్తపరచగా

1. 0.001
2. 0.0001
3. 0.00001
4. 0.01

108. The difference of period and periodicity of $0.\overline{99}$

$0.\overline{99}$ యొక్క వ్యవధి మరియు అవధుల యొక్క తేడా

1. 99
2. 97
3. 96
4. 90

109. 40% of a number is 800 then the number is

ఒక సంఖ్యలో **40%** అనునది **800** అయిన ఆ సంఖ్య

1. 2500
2. 2300
3. 2200
4. 2000

110. If cost of six books is ₹ 96 then cost of 15 books is (in Rupees)

ఆరు పుస్తకాల వెల **₹ 96** అయిన **15** పుస్తకాల వెల **(**రూపాయిలలో**)**

1. 240
2. 300
3. 320
4. 340

111. If diameter of a circle is 14cm then its circumference is (in cm)

ఒక వృత్తము యొక్క వ్యాసము **14** సెం.మీ. అయిన దాని చుట్టుకొలత **(**సెం.మీ.లలో**)**

1. 154
2. 54
3. 44
4. 144

112. Median of first ten natural numbers is

మొదటి 10 సహజసంఖ్యల మధ్యగతము

1. 2.5
2. 3.5
3. 5.5
4. 10

113. "Pie" chart consists of

1. Squares
2. Triangles
3. Sectors
4. Rectangles

"పై" చిత్రం వీటిని కలిగి ఉంటుంది.

1. చతురస్రాలు
2. త్రిభుజాలు
3. సెక్టారులు
4. దీర్ఘచతురస్రాలు

114. If $A = 3x^2 - 2x - 5$; $B = -4x^2 + x - 3$ then $B - A$ is equal to

$A = 3x^2 - 2x - 5$; $B = -4x^2 + x - 3$ అయిన $B - A$ కి సమానమైనది

1. $7x^2 + 3x + 2$
2. $-7x^2 - 3x + 2$
3. $-7x^2 + 3x + 2$
4. $7x^2 - 3x - 2$

115. Aryabhatta was appointed as the Chancellor of Nalanda University by this king

1. Samudra Gupta
2. Chandra Gupta Vikramaditya
3. Budda Gupta
4. Bimbisara

ఆర్యభట్టను నలందా విశ్వవిద్యాలయానికి కులపతిగా నియమించిన రాజు.

1. సముద్రగుప్తుడు
2. చంద్రగుప్త విక్రమాదిత్యుడు
3. బుద్ధగుప్తుడు
4. బింబిసారుడు

116. "Classifies the given numbers into even and odd numbers" – this specification comes under this objective

1. Knowledge
2. Understanding
3. Application
4. Skill

"ఇవ్వబడిన సంఖ్యలను సరి, బేసి సంఖ్యలుగా వర్గీకరించును" అను స్పష్టీకరణ ఈ లక్ష్యమునకు చెందినది

1. జ్ఞానము
2. అవగాహన
3. వినియోగము
4. నైపుణ్యము

117. One of the limitations of "Heuristic Method" is

1. Child Centeredness
2. Develops Self Learning
3. Uneconomical in terms of time
4. Inculcates scientific attitude

అన్వేషణ పద్ధతిలో గల ఒక పరిమితి

1. శిశు కేంద్రీయత
2. స్వీయ అభ్యసనను పెంపొందించును
3. ఎక్కువ సమయం తీసుకుంటుంది
4. శాస్త్రీయ వైఖరిని పెంపొందిస్తుంది

118. The instrument that is not in “Mathematical instrument box”

1. Protractor
2. Divider
3. Compass
4. Tape

గణిత పరికరాల పెట్టెకు చెందని పరికరము

1. కోణమానిని
2. విభాగిని
3. వృత్త లేఖిని
4. టేపు

119. "Curriculum is a tool in the hands of an artist (teacher) to mould his material (pupils) according to his ideals (aims) in his studio (school)" – This definition is given by

1. P. Samuel
2. Alberty
3. Siddiqui
4. Cunningham

“విద్యాప్రణాళిక కళాకారుని (ఉపాధ్యాయుని) చేతిలో తన ఆశయాలకు అనుగుణంగా తన కళాక్షేత్రంలో (పాఠశాలలో), తన సామాగ్రి (విద్యార్థి) ని తీర్చిదిద్దడానికి ఉపయోగించే ఒక సాధనం” అని నిర్వచించినవారు

1. పి. శామ్యూల్
2. ఆల్‌బర్టీ
3. సిద్ధిఖీ
4. కన్నింగ్‌హామ్

120. The Academic Standard to be tested through the following test item

"Which is the largest 4-digit number formed with 5, 7, 2, 8"

1. Reasoning - Proof
2. Communication
3. Connection
4. Representation - Visualisation

"5, 7, 2, 8 లతో ఏర్పడే నాలుగు అంకెల అతిపెద్ద సంఖ్య ఏది"
ఈ పరీక్షాంశం ద్వారా పరీక్షించదలచిన విద్యాప్రమాణము

1. కారణాలు చెప్పుట - నిరూపణలు చేయుట
2. వ్యక్తపరుచుట
3. అనుసంధానం
4. ప్రాతినిధ్యపరుచుట - దృశ్యీకరణ

121. The method used to separate dissolved substances from a liquid is

1. Crystallisation
2. Sublimation
3. Condensation
4. Sedimentation

ఒక ద్రవం నుండి దానిలో కరిగిన పదార్థాలను వేరుచేయడానికి వాడే పద్ధతి

1. స్ఫటికీకరణం
2. ఉత్పతనము
3. సాంద్రీకరణం
4. తేర్చడం

122. The grease stains are removed by using …

1. Ammonium hydroxide
2. Sodium hydroxide
3. Aluminium hydroxide
4. Calcium hydroxide

గ్రీజు మరకలు తొలగించడానికి వాడే పదార్థం

1. అమ్మోనియం హైడ్రాక్సైడ్
2. సోడియం హైడ్రాక్సైడ్
3. అల్యూమినియం హైడ్రాక్సైడ్
4. కాల్షియం హైడ్రాక్సైడ్

123. If a body in translatory motion moves along a curved path then the motion is

1. Oscillatory motion
2. Rotatory motion
3. Curvilinear motion
4. Uniform motion

స్థానాంతర చలనంలో ఉన్న వస్తువు వక్రరేఖా మార్గంలో ఉన్నట్లయితే, ఆ చలనం

1. డోలన చలనం
2. భ్రమణ చలనం
3. వక్రరేఖీయ చలనం
4. సమచలనం

124. Activated Carbon is used in making of

1. Fire works
2. Water purification systems
3. Antiseptic ointments
4. Cooking utensils

శుద్ధిచేయబడిన కార్బన్‌ను దీనిలో వాడతాం

1. బాణాసంచా తయారీలో
2. నీటిని శుద్ధిచేసే వ్యవస్థలో
3. ఆంటిసెప్టిక్ ఆయింట్‌మెంట్ తయారీలో
4. వంటపాత్రల తయారీలో

125. The familiar form of polyester used for making bottles, utensils, films, wires is

సీసాలు, వంటపరికరాలు, ఫిల్మ్‌లు, తీగలు వంటి వస్తువులను తయారు చేయుటకు ఉపయోగించు సుపరిచిత పాలిస్టర్ యొక్క రూపం

1. HDPE
2. PVC
3. PET
4. LDPE

126. The gas that present in higher quantity in air is

1. Carbon dioxide
2. Oxygen
3. Hydrogen
4. Nitrogen

గాలిలో ఎక్కువ పరిమాణంలో ఉన్న వాయువు

1. కార్బన్ డై ఆక్సైడ్
2. ఆక్సిజన్
3. హైడ్రోజన్
4. నైట్రోజన్

127. The disease that spreads through House flies

1. Typhoid
2. Malaria
3. Dengue
4. Filaria

ఈగల వలన వ్యాపించే వ్యాధి

1. టైఫాయిడ్
2. మలేరియా
3. డెంగ్యూ
4. ఫైలేరియా

128. Centre for collecting and conserving the genes of different plants

1. Seed development Agency
2. The National Bureau of Plant Genetics
3. Deccan Development Society
4. Council for Green Revolution

మొక్కల జన్యువులను సేకరించి భద్రపరిచే సంస్థ

1. విత్తనాభివృద్ధి సంస్థ
2. నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనిటిక్స్
3. దక్కన్ డెవలెప్మెంట్ సొసైటీ
4. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్

129. The fibre like structures that connect two bones are

1. Tendons
2. Cartilage
3. Joints
4. Ligaments

రెండు ఎముకలను కలిపే తంతుయుత నిర్మాణాలు

1. టెండాన్స్
2. మృదులాస్థి
3. కీళ్ళు
4. లిగమెంట్స్

130. Identify the incorrect pair

1. Budding – Amoeba
2. Fission - Paramecium
3. Fragmentation - Fungi
4. Regeneration – Planaria

కింది వానిలో సరికాని జత

1. కోరకీభవనం - అమీబా
2. విచ్ఛిత్తి - పారమీసియం
3. ముక్కలగుట - శిలీంధ్రాలు
4. పునరుత్పత్తి - ప్లనేరియ

131. The Red data book is published by

రెడ్ డేటా బుక్‌ను ప్రచురించినది

1. ICRISAT
2. ZSL
3. IUWC
4. BSI

132. The season for Kharif crops

1. June to October
2. October to March
3. November to February
4. December to April

ఖరీఫ్ పంటకాలం

1. జూన్ నుంచి అక్టోబర్
2. అక్టోబర్ నుంచి మార్చి
3. నవంబర్ నుంచి ఫిబ్రవరి
4. డిసెంబర్ నుంచి ఏప్రిల్

133. In Mahajanapadas ‘Bhartukas’ means

1. Head of the family
2. Workers
3. Village Head man
4. Judge

మహాజనపదాలలో ‘భర్తుకా’ అనగా

1. ఇంటి యజమాని
2. సేవకులు
3. గ్రామపెద్ద
4. న్యాయమూర్తి

134. First woman Loco driver in India

1. Surekha Misra
2. Surekha Bachchan
3. Surekha Yadav
4. Surekha Raman

భారతదేశంలో ప్రథమ మహిళా రైలింజన్ డ్రైవరు

1. సురేఖా మిశ్రా
2. సురేఖా బచ్చన్
3. సురేఖా యాదవ్
4. సురేఖా రామన్

135. Shivaji's Guru was

1. Tulasidas
2. Kabirdas
3. Samarth Ramdas
4. Moropanth

శివాజీ గురువు

1. తులసీదాస్
2. కబీర్‌దాస్
3. సమర్థ రామదాసు
4. మోరోపంత్

136. The poets in Sri Krishna Devaraya's court were called as,

1. Navaratnas
2. Dasapathis
3. Asthadiggajas
4. Navanidhis

శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలోని కవులు ఇలా పిలువబడేవారు

1. నవరత్నాలు
2. దశపతులు
3. అష్టదిగ్గజాలు
4. నవనిధులు

137. The first President of India was

1. V.V. Giri
2. Sarvepalli Radha Krishna
3. Neelam Sanjeeva Reddy
4. Dr. Babu Rajendra Prasad

భారతదేశానికి తొలి రాష్ట్రపతి

1. వి.వి.గిరి
2. సర్వేపల్లి రాధాకృష్ణన్
3. నీలం సంజీవరెడ్డి
4. డా॥ బాబూ రాజేంద్ర ప్రసాద్

138. The resource that never get exhausted is

1. gas
2. coal
3. water
4. wind

ఎప్పటికీ తరిగిపోని శక్తివనరు

1. గ్యాసు
2. బొగ్గు
3. నీరు
4. గాలి

139. The Eldest son of Shah Jahaan was

1. Shah Shuja
2. Murad
3. Dara Shukoh
4. Aurangzeb

షాజహాన్ పెద్ద కుమారుడు

1. షా షుజా
2. మురాద్
3. దారా షుకో
4. ఔరంగజేబ్

140. Mirabai is a disciple of

1. Kabirdas
2. Ravidas
3. Guru Nanak
4. Guru Gobind

మీరాబాయి ఇతని శిష్యురాలు

1. కబీర్‌దాస్
2. రవిదాస్
3. గురునానక్
4. గురుగోవింద్

141. This emperor granted a right to Robert Clive to rule Bengal

1. Bahadur Shah
2. Shah Alam
3. Jahangir
4. Anwaruddin

బెంగాల్ పాలకునిగా రాబర్ట్ క్లైవ్‌కు హక్కు కల్పించిన చక్రవర్తి

1. బహదూర్ షా
2. షా ఆలం
3. జహంగీర్
4. అన్వరుద్దీన్

142. Civil Disobedience movement took place in the year

శాసనోల్లంఘన ఉద్యమం జరిగిన సంవత్సరం

1. 1920
2. 1930
3. 1945
4. 1910

143. British Viceroy in India at the time of Independence was

1. Rippon
2. Mountbatten
3. Curzon
4. Canning

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి బ్రిటిష్ వైస్రాయిగా ఉన్నవారు

1. రిప్పన్
2. మౌంట్‌బాటెన్
3. కర్జన్
4. కానింగ్

144. The Nizam who wanted Hyderabad to remain as an independent Kingdom at the time of independence is

1. Usman Alikhan
2. Aagakhan
3. Ali khan
4. Syed Ahmad Khan

స్వాతంత్ర్యం వచ్చినపుడు హైదరాబాద్‌ని స్వతంత్ర రాజ్యంగా ఉంచాలని భావించిన నిజాం

1. ఉస్మాన్ ఆలీఖాన్
2. ఆగాఖాన్
3. ఆలీఖాన్
4. సయ్యద్ అహ్మద్‌ఖాన్

145. A basic process among the following is

1. Experimenting
2. Hypothesising
3. Data Interpretation
4. Classification

కింది వానిలో ఒకటి మౌళిక ప్రక్రియ

1. ప్రయోగం చేయడం
2. పరికల్పన ప్రతిపాదన
3. దత్తాంశ వ్యాఖ్యానం
4. వర్గీకరించడం

146. The objective that belongs to affective domain is

1. Analysis
2. Valuing
3. Articulation
4. Manipulation

భావావేశ రంగానికి సంబంధించిన లక్ష్యం

1. విశ్లేషణ
2. విలువకట్టడం
3. ఉచ్ఛారణ
4. హస్తలాఘవం

147. 'Curriculum should be revised periodically based on research' – This is the suggestion of

1. Kothari Commission
2. NPE-1986
3. Eswari Bhai Patel Committee
4. UNESCO Planning Mission of Experts

'పరిశోధనల ఆధారంగా విద్యాప్రణాళికను కాలానుగుణంగా సమీక్షించాలి' - ఈ సూచన చేసినది

1. కొఠారి కమీషన్
2. ఎన్‌పిఇ-1986
3. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ
4. యునెస్కో ప్లానింగ్ మిషన్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్

148. The memory power of normal individual is heighest in the following context

1. by seeing
2. by telling and doing
3. by hearing and seeing
4. by reading

కింది సందర్భంలో సాధారణ వ్యక్తి జ్ఞాపకశక్తి అధికంగా ఉంటుంది.

1. చూచినదానిలో
2. చెప్పి, చేసిన దానిలో
3. విని, చూచినదానిలో
4. చదివినదానిలో

149. Lecture demonstration method is mostly useful in situations where

1. there is availability of air and ventilation
2. the apparatus are costly and rarely available
3. there is a good demo room
4. there is scarcity of time

ఈ పరిస్థితిలో ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి అత్యంత ఉపయోగకరమౌతుంది.

1. గాలి, వెలుతురు అందుబాటులో ఉన్నప్పుడు
2. ఖరీదైన పరికరాలు అరుదుగా లభించే సందర్భాలలో
3. మంచి ప్రదర్శనాగది ఉన్నప్పుడు
4. సమయాభావ పరిస్థితిలో

150. An example for projective test is

1. The Bell Adjustment Inventory
2. Minnesota Multiphasic Personality Inventory
3. Mechanical Aptitude Test
4. Story Completion Test

ప్రక్షేపక సాంకేతిక నికషకు ఉదాహరణ

1. ది బెల్ అడ్జెస్ట్‌మెంట్ ఇన్వెంటరి
2. మిన్నిసోటా మల్టీఫేజిక్ పర్సనాలిటి ఇన్వెంటరీ
3. సహజ సామర్థ్య యాంత్రిక నికష
4. కథాపూరణ నికష